ప్రజాశక్తి
ఆదివారం మార్చి 30 2025 8 పేజీలు
శ్రీకాకుళం



రేపు 'మీకోసం' రద్దు

శ్రీకాకుళం : రంజాన్ పండగ నేపథ్యంలో ప్రభుత్వ సెలవు రోజు కావడంతో ఈనెల 31వ తేదీన జిల్లాపరిషత్ సమావేశ మందిరం, జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)ను రద్దు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ప్రకృతి పరవశించే వేళ ...

ఆది అంతాలు లేనిది కాలం. నిరంతరంగా, నిర్విరామంగా సాగుతూనే ఉంటుంది భూభ్రమణం. 'ఇదిగో... ఇది మొదలు.. అదిగో.. అది చివర' అని చెప్పడానికి కాలానికి విభజన రేఖలు లేవు. కానీ, ఇతరత్రా ఏ జంతుజాలానికీ అవసరం లేని కాల విభజన, కాల నిర్ధారణ మనిషికి అవసరం. ఏకాలంలో ఏం జరిగిందో, ఏరోజున ఏం జరగాలో... మననం చేసుకోవడానికి, మార్గనిర్దేశం చూపడానికీ కాలగణన అవసరం. ప్రకృతిలో జరిగే మార్పులనే ప్రామాణికంగా తీసుకొని 'ఇది ఏడాది మొదలు' అన్న లెక్క ఆరంభమైంది. ఆ ఆరంభ సంరంభమే సంవత్సరాది. తెలుగు లోగిళ్లలో చిందాడే ఉగాది.

'శిశిరంలో వాడినా, ఓడినా వసంతం నాటికి కొంగొత్తగా చివుళ్లెత్తే చైతన్యమే జీవితం' అని చాటే ప్రకృతి పండగ ఇది. శిశిరంలో ఆకులన్నీ రాలిపోతాయి. చూస్తుండగానే చెట్లు మోడువారిపోతాయి. కొమ్మల మధ్యలోంచి చూస్తే, అంతా శూన్యమే కనిపిస్తుంది. చూపు నిండా వెలితి మేఘాలు ఆవరిస్తాయి. కింద రాలిపడిన ఆకులు ఎండిపోయి, గాలివాటుకు ఎటెటో చెల్లాచెదురైపోతాయి. అన్నాళ్లూ కళకళలాడిన చెట్టు వెలవెలాపోయినందుకు కలవరపడిపోదు. విలవిల్లాడదు. భోరుమని విలపించదు. నిరాశను కౌగిలించుకోదు. నీరసాన్ని నెత్తికెత్తికోదు. రాలిన ఆకుల స్థానే కొత్త చివుళ్లను మొలకెత్తడానికి సమాయత్తమవుతుంది.

ఎండలు దండిగా దండెత్తుతున్నా సరే... భూమి పొరల్లోంచి చెమ్మను నెమ్మదినెమ్మదిగా సంగ్రహించి... లేలేత చివుళ్లకు ప్రాణధారగా అందిస్తుంది. అలా అందిన శక్తిని అందుకొని లేలేత ఆకులు సరికొత్తగా పరవశిస్తాయి. మోడువారిన చెట్టు నిండా హరితవర్ణపు పతాకాల్లా ఆకులు రెపరెపలాడతాయి. గుబురు కిరీటాలను ధరించిన ధీరశిఖరంలా చెట్టు నిండుగా, కనువిందుగా కనిపిస్తుంది. అలాంటి గుబురు కొమ్మల్లో దాక్కొని దాక్కొని కోయిల కూహూకూహూ రావాలు చేస్తుంది. అదొక ప్రకృతి సందోహం! గాలి సవ్వడికి గొంతును సవరించుకొని లేలేత ఆకులు సాగించే గానలహరి! అంతా అయిపోయింది అన్న చోట– 'ఇంకా ఎంతో ఉంది' అని చాటి చెప్పే సందర్భం ఈ వసంతం. శూన్యం ఆవరించింది అనుకున్నప్పుడు అనంతంగా ఆశలు మోహరించే సంకేతం ఈ ఉగాది. ప్రతికూలతలు పొటమరించిన చోట, అనుకూలంగా తొలకరించే ఆశావహ దృక్పథానికి అర్థవంతమైన పర్వదినమే **ఉగాది.**

ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

టిడిపి కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో క్రమేణా అసంతృప్తి పెరుగుతోంది. కొన్ని తరగతుల్లో అవి రోడ్డెక్కే పరిస్థితికి దారితీస్తోంది. ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన గిరిజనులు ఇటీవల శ్రీకాకుళం నగరంలో భారీ ర్యాలీ, కలెక్టర్ వద్ద ధర్నా చేపట్టి తమ నిరసనను తెలియజేయడం చూశాం. గిరిజన సంఘం ఇచ్చిన పిలుపునకు అనూహ్య స్పందన కనిపించింది. గూడేలను విడిచి సాధారణంగా బయటకు వచ్చేందుకు ఇష్టపడని గిరిపుత్రులు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు రావడం వారిలో ఈ ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తికి అద్దం పడుతోంది. ఆదివాసీల్లో ఆ స్థాయిలో నిరసన పెల్లుబికడానికి కారణాలు లేకపోలేదు. జిల్లాల విభజన తర్వాత సీతంపేట ఐటిడిఎ పార్వతీపురం మన్యంలో చేరడంతో ఐటిడిఎ లేని జిల్లాగా శ్రీకాకుళం మిగిలిపోయింది.

ఐటిడిఎ ఏర్పాటు చేయాలని గిరిజనులు గత వైసిపి ప్రభుత్వానికి మొర పెట్టుకున్నా ఫలితం కనిపించలేదు. అదే సమయంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా పాతపట్నం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటిడిఎ ఏర్పాటు చేస్తామంటూ హామీనివ్వడంతో తమ సమస్య తీరుతుందని వారు భావించారు. ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలు గడుస్తున్నా, ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి ప్రయత్నాలు లేకపోవడంతో వారిలో అసంతృప్తి మొదలైంది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ఐటిడిఎపై తీర్మానం చేసి కేంద్రానికి పంపకపోవడం, గత నెలలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దీనిపై ప్రస్తావన లేకపోవడంతో, ఐటిడిఎ ఏర్పాటు చేసే ఉద్దేశం ప్రభుత్వంలో లేనట్లుగా వారికి అర్థమైంది. అందులో భాగంగానే ఐటిడిఎ ప్రధాన డిమాండ్‌గా ఆందోళనకు దిగారు. దీంతోపాటు జిల్లాలో అటవీ ఉత్పత్తుల కొనుగోలు జిసిసి ఏర్పాటు, జిఒ నంబరు 3 అమలు వంటి అంశాలపై వారు గళమెత్తారు. దీనిపై ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉపశమనం కలిగించే సంక్షేమ పథకాలను అమలు చేయకపోగా, వారిపై మరింత ఆర్థిక భారం మోపేలా విద్యుత్ ఛార్జీలను పెంచడం ప్రజలను ఆగ్రహానికి గురిచేసింది. తాము అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తాం... సెకీ ఒప్పందాలను రద్దు చేస్తాం... స్మార్ట్ మీటర్లను పగులగొడతామని ఎన్నికల ముందు చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి రాగానే అందుకు విరుద్ధంగా వ్యవహరించడాన్ని ప్రజలు జీర్ణించుకోలేపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలపై భారం, ప్రభుత్వ మోసాన్ని ఎండగట్టేందుకు సిపిఎం నడుబిగించింది. తన శక్తి మేర ప్రజలను సమీకరించి జిల్లావ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టడం ద్వారా జనంలో ఆ అంశం చర్చకు వచ్చేలా చేయడంలో సక్సెస్ అయింది.

ప్రశాంతంగా సాగుతున్న పదో తరగతి పరీక్షల వేళ డిఇఒ తిరుమల చైతన్య వ్యవహరించిన తీరుతో జిల్లావ్యాప్తంగా కలకలం రేగింది. కుప్పిలి మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో అవకతవకలు చోటుచేసుకున్నాయన్న సాకుతో ఏకంగా 14 మంది ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు వేయడం, ఆరుగురిపై క్రిమినల్ కేసులు పెట్టడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. డిఇఒ తిరుమల చైతన్య దుందుడుకు చర్యలపై ఉపాధ్యాయలోకం భగ్గుమంది.



పలురూపాల్లో వారు సాగించిన పోరాటాల ఫలితంగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఏడుగురిపై సస్పెన్షన్ ఎత్తేశారు. ఆ తర్వాత డిఇఒ కార్యాలయంలో విచారణ చేపట్టిన ఆర్‌జెడి విజయభాస్కర్ మరో ముగ్గురిపై సస్పెన్షన్ ఎత్తేశారు. అక్రమ సస్పెన్షన్లు చేసిన డిఇఒ తిరుమల చైతన్యను విధుల నుంచి తప్పించాలని, డిబార్ అయిన విద్యార్థులకు న్యాయం చేయాలన్న అంశాలపై అధికారుల నుంచి స్పష్టమైన హామీ ఏదీ లేకపోవడంతో వారు ఆందోళనలను కొనసాగించాలనే నిర్ణయించారు. వచ్చే నెల మూడో తేదీన జరిగే పదో తరగతి స్పాట్ వ్యాల్యుయేషన్‌ను బహిష్కరిస్తామని ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక హెచ్చరించిన నేపథ్యంలో ప్రభుత్వమే నేరుగా జోక్యం చేసుకుని దీనికి ముగింపు పలకాల్సి ఉంది.

ఆయా తరగతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు సాగిస్తుంటే, మరోవైపు అమరావతిలో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లా తలసరి ఆదాయం తగ్గిపోతోందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. జిల్లా ప్రజల తలసరి ఆదాయం ఎందుకు తగ్గుతోందంటూ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది. తలసరి ఆదాయంలో జిల్లా వెనుకబడిపోయింది, ఈ సమస్య ఎందుకొచ్చింది అంటూ నిలదీయడం అందరినీ ఆశ్చర్చపరిచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లెక్కలతో కలుపుకుంటే నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబుకే అర్థం కాకపోతే కొత్త అమాత్యునికేం అవగాహన ఉంటుంది? జిల్లా పర్యటనకు ఎన్నిసార్లు వచ్చారో లెక్కే లేదు. జిల్లా ప్రగతిపై అధికారులతో అనేక పర్యాయాలు సమీక్షించారు కూడా. జిల్లా పరిస్థితులపై సుదీర్ఘ కాలం పనిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉన్న అవగాహన బహుశా ఏ ముఖ్యమంత్రికి ఉండకపోవచ్చు. ఇంత అపార అనుభవం ఉన్న చంద్రబాబు, తొలిసారి మంత్రి అయిన కొండపల్లి శ్రీనివాస్‌ను, రెండు మూడేళ్లు పనిచేసే కలెక్టర్‌నో అడిగితే వారేం చెప్తారు?. అభివృద్ధిపై హామీలు ఇచ్చేది బాబు, జిల్లా వెనుకబాటుకు మాత్రం మంత్రులు, కలెక్టర్లు బాధ్యులను చేస్తున్నట్లుగా ముఖ్యమంత్రి తీరు కనిపిస్తోంది.

బాబు ఇచ్చిన హామీల్లో ఒక అంశాన్ని పరిశీలిద్దాం. జిల్లాలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి సస్యశ్యామలం చేస్తామని ప్రతి పర్యటనలో చెప్పే బాబు తన ఐదేళ్ల కాలం (2014-19)లో 70 శాతం పూర్తయిన వంశధార ప్రాజెక్టు స్టేజ్-2 ఫేజ్-2ను పూర్తి చేయలేకపోయారు. అదే పూర్తయితే 2.40 లక్షల ఎకరాల ఆయుకట్టు స్థిరీకరణ, రెండో పంటకూ నీళ్లు వచ్చేవి. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పరిస్థితి అంతే. టిడిపి హయంలో 38 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి. రాష్ట్రం విడిపోయిన తర్వాత లెక్కలు తీసుకున్నా 2014-19 కాలంలో జిల్లాకు ఒక్క కొత్త పరిశ్రమ రాలేదు. జ్యూట్, సింథటిక్, కాన్‌కాస్ట్, గ్రానైట్, జీడి వంటి అనేక పరిశ్రమలు మూతపడ్డాయి. రైతులు, కార్మికుల ఆదాయం మెరగవకుండా జిల్లా తలసరి ఆదాయం ఎలా పెరుగుతుంది? తలసరి ఆదాయం తగ్గిపోతుందంటూ మళ్లీ ముఖ్యమంత్రి చంద్రబాబే విచారించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అవుతుంది.



మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటిష్టంగా అట్రాసిటీ చట్టాల అమలు

శ్రీకాకుళం అర్బన్ : అట్రాసిటీ చట్టాలను పటిష్టంగా అమలు చేయడంతో పాటు ఎస్‌సి, ఎస్‌టిల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. పౌర హక్కుల పరిరక్షణ, అత్యాచార నిరోధక చట్టంపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీతో ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలిసి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను సభ్యులు పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అట్రాసిటీ కేసుల పరిష్కారం ఆలస్యం కాకూడదన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ విశ్వమోహన్ రెడ్డి గత సమావేశంలో అంశాలపై చేపట్టిన పనులు వివరించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు పనిముట్లు, ఇన్సూరెన్స్ తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, కెఆర్‌సి ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మణరావు, డిపిఒ భారతీ సౌజన్య, బిసి సంక్షేమశాఖ అధికారి ఇ.అనురాధ, లీడ్‌బ్యాంకు మేనేజర్ కిరణ్ కుమార్, కమిటీ సభ్యులు దండాసి రాంబాబు, తోట రాములు, దాసరి తిరుమలరావు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

1న 'పది' సోషల్ పరీక్ష

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఈనెల 31వ తేదీన నిర్వహించాల్సిన పదో తరగతి సోషల్ పరీక్ష ఏప్రిల్ ఒకటో తేదీకి వాయిదా పడిందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. 31న రంజాన్ కారణంగా ప్రభుత్వం ఈ పరీక్షను మంగళవారానికి వాయిదా వేసిందని తెలిపారు. మార్పును విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

గర్భిణి దారుణ హత్య

భర్తపై అనుమానం!

ప్రజాశక్తి - కవిటి

శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం ఆర్.కరాపాడులో ఐదు నెలల గర్భిణి కొంతల మీనాక్షి (26) శనివారం హత్యకు గురైంది. వివరాల్లోకి వెళ్తే ఆర్.కరాపాడుకు చెందిన కొంతల దిలీప్ అదే గ్రామానికి చెందిన మీనాక్షిని ఐదేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఎలక్ట్రికల్ పనులు చేసుకుంటున్న దిలీప్, స్థానిక పాఠశాలలో వాలంటీర్‌గా పనిచేస్తున్న మీనాక్షి జీవితం ఐదేళ్లు ఒడిదుడుకులతోనే సాగింది. వీరికి మూడేళ్ల కుమార్తె జాహ్నవి ఉండగా, ప్రస్తుతం మీనాక్షి ఐదు నెలల గర్భవతి. ఇటీవల కాలంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. మీనాక్షికి వైద్య పరీక్షల కోసం శుక్రవారం సాయంత్రం సోంపేట వెళ్లారు. తిరిగి వస్తుండగా గ్రామానికి సమీపంలో రైల్వే ట్రాక్ దాటిన తర్వాత భార్యాభర్తలపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. మీనాక్షి తలపై బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఆమెను సోంపేట సిహెచ్‌సికి తరలించేసరికి మృతి చెందింది. ఈ దాడిలో దిలీప్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు పోలీసులు అందజేశారు. ఇచ్ఛాపురం సిఐ చిన్నంనాయుడు, కవిటి తహశీల్దార్ మురళీ మోహన్, ఎస్ఐ రవివర్మ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తమ కుమార్తెను అల్లుడే హత్య చేశాడని మృతురాలి తండ్రి బోడయ్య కవిటి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తమ కూతురిని అన్యాయంగా పొట్టన పెట్టుకున్నాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చిన్నంనాయుడు తెలిపారు.



కొంతల మీనాక్షి (ఫైల్ ఫొటో)



మీనాక్షి మృతదేహం

సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

జీవనోపాధుల నిర్వహణకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఏరియా కో-ఆర్డినేటర్ రామ్మోహన్ అన్నారు. మండల సమాఖ్య కార్యాలయంలో స్వయం సంఘ సభ్యులకు వార్షిక అప్పులు, జీవనోపాధుల ప్రణాళికుల తయారీపై విఒఎలకు, ఏన్యూమరేటర్లకు శనివారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ సభ్యులకు అవసరమైన సమయంలో వారి జీవనోపాధులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వారి కుటుంబ అవసరాలకు కావాల్సిన పెట్టుబడికి రుణాలు, జీవనోపాధులు ప్రణాళిక తయారు చేసేందుకు మొబైల్ యాప్‌ను ఇవ్వనున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల ఎపిఎం గొడబ ప్రసాదరావు, ఎపిఎం ఈశ్వర్, సిసిలు రేణుక, హరిప్రియ, వెంకటరమణ, అకౌంటెంట్ మీనా పాల్గొన్నారు.

పలాస : డ్వాక్రా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలతో జీవనోపాధి పెంపొందించాలని వెలుగు సోంపేట క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ చింతాడ రామ్మోహనరావు అన్నారు. పలాస వెలుగు కార్యాలయంలో వార్షిక అప్పులు జీవనోపాధుల ప్రణాళిక పై ముగింపు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉన్నతి కో-ఆర్డినేటర్ జి.శ్రీధర్, ఉపాధ్యక్షులు పి.అంబిక, కోశాధికారి త్రివేణి, ఎపిఎం జాంబవతి, సిసిలు ధనలక్ష్మి, నాగమ్మ, తేజేశ్వరరావు, కళ్యాణి పాల్గొన్నారు.



మందస : మాట్లాడుతున్న కూర్మారావు

మందస : జీవనోపాధుల మెరుగుకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ వెలుగు ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. ఈ మేరకు స్వయంశక్తి సంఘ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు సవర కాంతమ్మ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకట సత్యనారాయణ

దళారులను నమ్మి మోసపోవద్దు

పొందూరు: రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలలో దళారీలను నమ్మి మోసపోవద్దని మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో శనివారం మార్క్‌ఫెడ్, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అపరాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మార్కెట్‌లో మద్దతు ధర కన్నా తక్కువ ధరకు అపరాలను కొనుగోలు చేస్తున్నారని, రైతులు నష్టపోకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రమణి, మాజీ ఎఎంసి చైర్మన్ అన్నెపు రాము, టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు అనకాపల్లి శ్రీరంగ నాయకులు, రణస్థలం ఎడిఎ వి.శ్రీనివాసరావు, ఎఒ బాబ్జీ, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

ప్రాథమిక విద్యతో భవితకు పునాది

రణస్థలం రూరల్: విద్యార్థులకు ప్రాథమిక విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నాలుగు మండలాల ఎస్ఎంసి చైర్మన్లు, ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన 117 జిఒను రద్దు చేసి ప్రస్తుత విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఐదు రకాల పాఠశాలలను అభివృద్ధి చేయుటకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కొత్త విద్యావిధానాన్ని రూపొందించారన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు అజ్జాడ త్రినాథరావు, లావణ్య, మురళీకృష్ణ, వాగ్దేవి, కారు పున్నయ్య, రాజ్ కిషోర్, అరసాడ రవి, ముల్లు శ్రీనివాసరావు, పలువురు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ధ్రువపత్రాలు అందజేత

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని ఆర్‌టిసి హెవీ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 19వ బ్యాచ్ డ్రైవర్లకు జిల్లా ప్రజారవాణా అధికారి ఎ.విజయకుమార్ శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. ఆర్‌టిసి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రతిఒక్కరు భవిష్యత్‌లో మంచి డ్రైవర్లుగా గుర్తింపు పొందాలన్నారు. ఆర్‌టిసిలో శిక్షణ పొందిన డ్రైవర్లకు సాంకేతికతపై అవగాహన ఉండడం వలన మంచి డ్రైవర్లుగా రాణిస్తారన్నారు. ఇప్పటివరకు 19 బ్యాచ్‌లకు శిక్షణ పూర్తయిందని, ఏప్రిల్ మొదటి వారంలో 20వ బ్యాచ్ శిక్షణ మొదలవుతుందన్నారు. లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఏడాది అనుభవం ఉన్న డ్రైవర్లు ఈశిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 40 రోజుల పాటు శిక్షణతో పాటు మెకానికల్ వర్క్, యోగ, వ్యక్తిత్వ వికాసం, ట్రాఫిక్‌రూల్స్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాకుళం 1, 2, టెక్కలి డిపో మేనేజర్లు అమర సింహుడు, రవిశంకర్ శర్మ, శ్రీనివాస్‌లు, శిక్షకుడు జి.ఎన్.రావు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న విజయకుమార్

కిటకిటలాడిన మార్కెట్

భారీగా పెరిగిన పూజా సామగ్రి ధరలు

ప్రజాశక్తి- గుజరాతీపేట

తెలుగువారి సంస్కృతికి ప్రతీక ఉగాది. సకల శుభాలకు తొలిమెట్టుగా భావిస్తారు. ఈ పర్వదినాన్నే అన్ని కార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా అవసరమైన పూజా సామగ్రిని ప్రజలు కొనుగోలు చేసేందుకు శనివారం మార్కెట్‌లో సందడి కనిపించింది. పూజాసామగ్రి కొనుగోలుదారులతో మార్కెట్లు కిటకిటలాడాయి. ఉగాదిరోజు రైతులు ఏరువాక పూయనున్నారు. ఈ మేరకు కొత్తక్రర, తాళ్లు తదితర వస్తువులు కొనుగోలు చేశారు. అలాగే ఉగాది పచ్చడికి అవసరమైన మామిడికాయలు, వేపపువ్వు, బెల్లం తదితర సామగ్రి కొనుగోలుదారులతో మార్కెట్ రద్దీగా కనిపించింది. బంగారు దుకాణాలు, విద్యుత్ పరికరాల దుకాణాలు కూడా కళకళలాడాయి. నగరంలోని పొట్టి శ్రీరాములు మార్కెట్‌లో అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. అయితే ఎన్నడూ లేనంతగా పూజా సామగ్రి, పండ్లు, కొబ్బరికాయలు, పువ్వుల ధరలు అమాంతం పెరిగాయి. కొబ్బరికాయ ధర రూ.30 నుంచి రూ.35 వరకూ పలికింది. మూర పువ్వుల ధర రూ.60 నుంచి రూ.70 వరకూ పలుకగా, చిన్నపాటి మామిడికాయ సైతం రూ.20 వరకూ విక్రయించారు. ధరలు పెరిగినా తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువ మంది కొనుగోలు చేశారు. కూరగాయల ధరలు కూడా పెరిగాయి. మరోవైపు బంగారం, వస్త్ర, విద్యుత్ పరికరాల దుకాణాలు కొనుగోలు దారులతో కళకళలాడుతూ కనిపించాయి.



రద్దీగా ఉన్న పొట్టి శ్రీరాములు మార్కెట్



విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్న వాసు

పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి- రణస్థలం

చేయి చేయి కలుపుదాం.. ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. అనే నినాదంతో డ్యాన్స్ మాస్టర్, సంఘ సేవకులు టంకాల వాసు, ఆయన కుటుంబ సభ్యులు శనివారం రణస్థలం మండల కేంద్రంలో ఉన్న ట్వింకిల్ కిడ్స్ పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.40 వేలు విలువ చేసే పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగానే పాఠశాల విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందించినట్లు తెలిపారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించి మంచి ఉన్నత స్థానంలో నిలిచి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చాపాన ప్రభారాణి, కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

ఆమదాలవలస: ప్రభుత్వం వివిధ కార్పొరేషన్‌ల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ రోణంకి వెంకటరావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సబ్సిడీ రుణాల దరఖాస్తుదారులకు బ్యాంక్ అధికారులతో కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు 57 యూనిట్లు మంజూరు కాగా 255 మంది దరఖాస్తులు చేసుకున్నారు. శనివారం జరిగిన ఇంటర్వ్యూలకు 160 మంది హాజరయ్యారు. బిసి, ఇడబ్ల్యుఎస్, కాపు కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలకు బ్యాంకు అధికారులతో కలిసి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థులు సబ్సిడీ రుణాలతో యూనిట్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అక్కులపేట, కలివరం ఎపిజివిబి మేనేజర్లు, కొర్లకోట ఎస్‌బిఐ మేనేజర్, ఇఒపిఆర్‌డి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



ఆమదాలవలస : మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటరావు

పొందూరు: ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ మీసాల మన్మథరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సబ్సిడీ రుణాల దరఖాస్తులను పరిశీలించారు. 29 పంచాయతీల పరిధిలో 564 మంది దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి సింహాచలం, యూనియన్ బ్యాంకు, కెనరా, సెంట్రల్, ఎపిజివిబి బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) అండర్ టన్నెల్ సమీపంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందినట్లు జిఆర్‌పి ఎస్ఐ మధుసూదనరావు శనివారం తెలిపారు. మృతుడు శ్రీకాకుళం పట్టణంలోని గూనపాలెంకు చెందిన జల్లిన లీలా రమణారావు (49)గా గుర్తించినట్లు తెలిపారు. మృతుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడని ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం తన ఇంటి నుంచి బయలుదేరి బయటకు వచ్చాడని, రాత్రి సమయం దాటినప్పటికీ ఇంటికి చేరకపోవడంతో కుటుంబసభ్యులు మృతుని ఫోన్ లోకేషన్ ట్రేస్ చేస్తూ ఆమదాలవలస వైపు వచ్చారని తెలిపారు. రైల్వేస్టేషన్ ఆవరణలో ఉన్న మృతదేహం రమణారావుగా గుర్తించి చనిపోయి ఉన్నట్లు జిఆర్‌పి సిబ్బందికి తెలియ జేశారు. సమాచారం అందుకున్న జిఆర్‌పి ఎస్ఐ మధుసూదనరావు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. రైల్వేట్రాక్ దాటుతుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు గుర్తించినట్లు తెలిపారు. మృతుడు భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.



లైట్లు వేసి ప్రయాణిస్తున్న వాహనదారులు

పొగమంచుతో అవస్థలు

ప్రజాశక్తి- పొందూరు

దట్టంగా కురుస్తున్న పొగమంచులో లైట్లు వేసుకుని వాహనాల రాకపోకలు కనిపిస్తున్న ఈ దృశ్యం పొందూరు – చిలకపాలెం రహదారిలోనిది. శనివారం ఉదయం 6 గంటల సమయంలో ఒక్కసారిగా దట్టంగా మంచు కురవడంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 6 గంటల వరకూ ఏమాత్రం లేని మంచు ఒక్కసారిగా వర్షం కురిసినట్లుగా కురవడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడకపోవడంతో వాహన దారులు లైట్లు వేసుకుంటూ రాకపోకలు సాగించాల్సి వచ్చింది. సుమారు 8 గంటల వరకూ పొగమంచు కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఒక పక్క వేకువజామున దట్టంగా పొగమంచు కురుస్తుండగా, మరోపక్క 9 గంటలు అయితే చాలు ఎండ తీవ్రత పెరిగి పోతుందని ఈ రెండు రకాల వాతావరణాలతో అవస్థలు తప్పడం లేదంటూ ప్రజలు పేర్కొంటున్నారు.

తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపిపి రజని

ప్రజాశక్తి- రణస్థలం

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పిన్నింటి రజని అధ్యక్షతన శనివారం రణస్థలం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రతిమూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ సమావేశ మందిరంలో జెడ్‌పిటిసి టొంపల సీతారాముడు, ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు, ఎఒ వి.ధనుంజయరావు ఆధ్వర్యంలో సమావేశం నామమాత్రంగానే సాగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు కొంతమంది రాకపోయినా వచ్చిన వారితోనే సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మత్స్యశాఖ, హౌసింగ్, ఉద్యానవన, అటవీశాఖ, పరిశ్రమల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, ఇరిగేషన్, ఎక్సైజ్ శాఖ, ఆర్అండ్‌బి శాఖ అధికారులు గైర్హాజరయ్యారు. తహశీల్దార్ ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ ఐదేళ్ల దాటిన ప్రతిఒక్కరు ఆధార్ కార్డుల్లో వేలిముద్రలను కోవాలన్నారు. ఐసిడిఎస్ పిఒ రూన్సీ మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా కుటుంబంలో మొదటి బిడ్డ జన్మించిన గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు మూడు విడతలుగా రూ.5 వేలు నగదు ప్రోత్సాహకం నేరుగా చెల్లించబడుతుందన్నారు. పశుసంవర్థక శాఖ లైవ్ స్టాక్ ఆఫీసర్ సత్యం మాట్లాడుతూ పాడి పరిశ్రమకు ప్రభుత్వం చాలా పథకాలు అమలు చేస్తుందన్నారు. ఎలక్ట్రికల్ ఎఇ తిరుపతిరావు మాట్లాడుతూ మండలంలోని లోవోల్టేజీ సమస్యలు గుర్తించి కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వెలుగు, గ్రామీణ ఉపాధి హామీ, గ్రామీణ నీటి సరఫరా, మండల ఇంజనీరింగ్ తదితర శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని ఎంపిడిఒ ఈశ్వరరావు ఆయా శాఖల అధికారులకు సూచించారు. కొన్ని శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో పలువురు ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, రాయపురెడ్డి భుజంగరావు, కాముడు, అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

డిఇఒ కార్యాలయం ముట్టడి

● విద్యార్థులకు న్యాయం చేయాలి ● డిఇఒను సస్పెండ్ చేయాలి ● ఉపాధ్యాయుల డిమాండ్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలోని ఎచ్చెర్ల మండలం కుప్పిలి మోడల్ స్కూల్ ఘటనకు జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్యను పూర్తి బాధ్యులను చేస్తూ తక్షణమే సస్పెండ్ చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ఉమ్మడి వేదిక ఆధ్వర్యాన ముట్టడించారు. ముందుగానే ఈ ప్రాంతంలో డిఎస్‌పి వివేకానంద, సిఐ పైడపునాయుడు నేతృత్వాన పోలీసు బలగాలను మొహరించారు. ప్రశాంత వాతావరణంలో నిరసన తెలియజేసుకోవాలని డిఎస్‌పి ఉపాధ్యాయ సంఘాల నాయకులకు సూచించారు. అనంతరం పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు డిఇఒ కార్యాలయానికి చేరుకుని మహాలక్ష్మి నగర్ కాలనీ రోడ్డుపై భైటాయించారు. డిఇఒకు వ్యతిరేకంగా


డిఇఒ కార్యాలయాన్ని ముట్టడించిన ఉపాధ్యాయులు

పెద్దఎత్తున నినాదాలు చేశారు. తక్షణమే అతనను విధుల నుంచి తొలగించి విద్యాశాఖ పరిధిలోనే కాకుండా డైట్ కళాశాలలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కుప్పిలి మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష రాయనీయకుండా గంట సేపు తనిఖీ పేరుతో నిలుపుదల చేశారని అన్నారు. దీనివల్ల విద్యార్థులు సక్రమంగా పరీక్ష రాయలేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. తనిఖీలకు హాజరైన వారినీ విచారించాలని డిమాండ్ చేశారు. ఆర్‌జెడి, ఆపై అధికారితో విచారణ చేపట్టాలన్నారు. ఉపాధ్యాయుల్లో ఇప్పటికే 10 మందిపై సస్పెన్షన్ ఎత్తి వేసినా విచారణ పేరుతో తిరిగి వారిపై డిఇఒ కక్ష సాధింపు తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన ఉపాధ్యాయులపైనా సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలన్నారు. ఉపాధ్యాయులపై మోపిన క్రిమినల్ కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డిబార్ చేసిన విద్యార్థులకు మనోధైర్యాన్ని అందించి సప్లమెంటరీ పరీక్షకు అనుమతించాలని కోరారు. ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, లేకుంటే ఏప్రిల్ 3 నుంచి నిర్వహించనున్న స్పాట్‌ను బహిష్కరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ నాయకులు చౌదరి రవీంద్ర, తంగి మురళీమోహన్, మదన్‌మోహన్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, గొంటి గిరిధర్, ఉమామహేశ్వరరావు, డిటిఎఫ్ నాయకులు పేడాడ కృష్ణారావు, ధర్మారావు, ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి, ఎపిటిఎఫ్ నాయకులు బల్లెడ రవి, ఎస్‌టియు నాయకులు జి.రమణ తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న అభిమానులు

రక్తదానంతో ప్రాణదానం

పలాస : రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణం కాపాడుతుందని సత్యసాయి విద్యా విహార్ ట్రస్టు చైర్మన్ మల్లా రామేశ్వరరావు అన్నారు. మండలంలోని రామకృష్ణాపురం సత్యసాయి విద్యావిహార్‌లో సత్యసాయి శత జయంతి వేడుకలలో భాగంగా ఉగాది పర్వదినం పురస్కరించుకుని ప్రాణదాత బ్లడ్ బాంక్ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక వ్యక్తి ఇచ్చిన రక్తంతో ఆరుగురు ప్రాణాలను కాపాడుతుందని చెప్పారు. ప్రతిఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా కొత్త రక్తం ఉత్పత్తి కావడం ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. రక్తదాన శిబిరంలో 79 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీను, కార్యదర్శి శరత్ బాబు, ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి పాల్గొన్నారు.

'ఉపాధి'లో రూ.4.33 కోట్ల అక్రమాలు

సిబ్బందికి షోకాజ్ నోటీసులు


మాట్లాడుతున్న డ్వామా పీడీ సుధాకరరావు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలో నిర్వహించి ఉపాధి హామీ పనుల్లో అవకతవకలపై సామాజిక ఈ నెల 15 నుంచి 28 వరకు చేపట్టిన తనిఖీల్లో బృందం బట్టబయలు చేసింది. మండల పరిషత్ కార్యాలయంలో డ్వామా పీడీ బి.సుధాకరరావు అధ్యక్షత 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.26,22, 19,983 పనులకు సంబంధించిన శనివారం ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి పనుల్లో మస్టర్లు లేకపోవడం, పనులు కొలతల్లో తేడా, చనిపోయిన వారికి మాస్టర్లు వేయడం వంటి వాటి ద్వారా రూ.4.33 కోట్లు వరకు నిధులు దుర్వినియోగం అయినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించింది. మాస్టర్లు గల్లంతుపై ఎపిఒ నర్సింహమూర్తి, ఇసి ధర్మారావు, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణమూర్తిలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మస్టర్లు గల్లంతుపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఉపాధి అక్రమాలపై ఉపాధి సిబ్బంది నుంచి రూ.10.96 లక్షలు రికవరీ, మరో రూ.7 లక్షలు ఫైన్ విధించారు. రూ.3 కోట్ల పనులపై విచారణ చేపట్టాలని ఎపిడి శైలజను ఆదేశించారు. ఎపిఒ, ఇసి, ఆరుగురు టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎంపిడిఒ పాస్‌వర్డ్ సిబ్బంది వద్ద మాత్రమే జాబ్ కార్డులు డిలేట్ చేయడం తీవ్రమైన నేరమని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో చాలా వరకు భర్త భార్యలకు, తల్లి కొడుకులకు వేర్వేరుగా జాబ్ కార్డులు ఉన్నాయన్నారు.

డబ్బులు వసూళ్లు సరికాదు

ఉపాధి పనులు తనిఖీకి వస్తున్న సామాజిక తనిఖీ సిబ్బంది కొందరు ఉపాధి సిబ్బంది నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇటువంటి పనులు మంచివి కావని పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది నుంచి డబ్బులు వసూలు చేస్తున్న సామాజిక తనిఖీ బృందాన్ని జిల్లాలో సామాజిక తనిఖీకి రానివ్వనని సిబంది తీరుపై ఎస్ఆర్ పి.తిరుపతిరావు ముందే అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జయంతి ప్రసాద్ పాల్గొన్నారు.

పేదలపై కక్షసాధింపు తగదు


రికార్డులను పరిశీలిస్తున్న తిలక్

కోటబొమ్మాళి: పేదలకు ప్రభుత్వం ఇచ్చిన కాలనీ ఇళ్లను రాజకీయ కక్షతో కూల్చివేత తగదని అధికారులు, కూటమి నాయకులు చేసిన తప్పులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైసిపి టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. మండలం లోని యలమంచిలిలో వీరఘట్టపు రజినికి జగనన్న కాలనీలో పట్టా ఇవ్వగా, ఆ స్థలంలో ఇంటి నిర్మాణం ప్రారంభించింది. పునాదులు వేయగా రాజకీయ కక్షతో శనివారం తెల్లవారుజామున రెవెన్యూ, పోలీస్ అధికారులు సమక్షంలో ప్రొక్లెయినర్‌తో కూల్చివేశారు. దీంతో గ్రామాన్ని తిలక్ సందర్శించి బాధితురాలిని ఓదార్చారు. మంత్రి అచ్చెన్నాయుడు ప్రోత్సా హంతో కూల్చివేయడం అమానవీయ చర్యలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, ఎంపిపి ప్రతినిధి రోణంకి ఉమామల్లేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షులు సంపతిరావు హేమ సుందర్ రాజు, వైఎస్ ఎంపిపి రోజా, సర్పంచ్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

కవిటి: మత్తు పదార్థాలు వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ దుర్గాప్రసాద్ హెచ్చరించారు. మండలంలోని అగ్రహారం, కొజ్జిరియా గ్రామాల్లో నవోదయం -2 కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటుసారా, ఒడిశా మద్యం, గంజాయి విక్రయాలు, వినియోగాలు నివారించేందుకు స్థానికులు సహకరించాలని కోరారు. వీటిని విక్రయించినా, వినియోగించినా టోల్ ఫ్రీ నంబరు 14405కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఫారెస్టు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విన్నపాలు.. వినవలె

ఉద్యోగోన్నతులపై డిజిటల్ అసిస్టెంట్ల వినతులు

వారంతా ఇంజినీరింగ్ పూర్తి చేసిన పట్టభద్రులు. అందులోనూ ఎంఫిల్, పిహెచ్‌డి చేసినవారు ఉన్నారు. వీరితో పాటు ఏకకాలంలో సచివాలయ ఉద్యోగులుగా చేరిన విఎఎ, ఎఎన్‌ఎం, విహెచ్‌ఎ, ఎహెచ్‌ఎ సిబ్బంది 10- 13 ఇంక్రిమెంట్లతో ఉద్యోగోన్నతులు పొందేందుకు అర్హత సాధిస్తుంటే... వీరి పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారుతోంది. దీంతో చేసేది లేక తమ సమస్యలు పరిష్కరించి తమకు ఉద్యోగోన్నతులు కల్పించాలంటూ డిజిటల్ అసిస్టెంట్లు మొరపెట్టుకుంటున్నారు. ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు అందర్నీ కలుస్తూ వేడుకుంటున్నారు.

ప్రజాశక్తి- కవిటి

రాష్ట్రవ్యాప్తంగా 9,600 మంది డిజిటల్ అసిస్టెంట్ల గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో 85 శాతం మంది ఇంజినీరింగ్ నేపథ్యం (బిటెక్, ఎంసిఎ, ఇతర టెక్నికల్ డిగ్రీలు) కలిగి, సాంకేతిక పరీక్ష ద్వారా నియమితులైన డిజిటల్ అసిస్టెంట్లు డేటా స్ట్రక్చర్స్, డేటాబేస్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ నెట్‌వర్క్స్, ఆపరేటింగ్ సిస్టమ్స్, ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ వంటి అధునాతన సాంకేతిక అంశాల్లో మంచి ప్రావీణ్యం కలిగిన వారు. అయినప్పటికీ వీరి నైపుణ్యాలు డేటా ఎంట్రీ వంటి సాధారణ పనులకు పరిమితం చేయడంపై వీరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ ప్రతిభతో పాటు ఉద్యోగోన్నతులూ మరుగున పడుతున్నాయని వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 2019-2024 మధ్య మూడు దఫాలుగా సర్వీస్ రూల్స్ సవరించినా డిజిటల్ అసిస్టెంట్ల స్థానం స్పష్టంగా నిర్వచించలేదని వీరు వాపోతున్నారు. సాంకేతిక పరీక్షలో ఉత్తీర్ణులైన డిజిటల్ అసిస్టెంట్లకు కేవలం ఒక ఇంక్రిమెంట్‌తో గ్రేడ్-వి కేటాయించడంపై వీరు పెదవివిరుస్తున్నారు. గణితం, ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్ వంటి విషయాల్లో నైపుణ్యం కలిగిన తమకు ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో విలేజ్ ప్లానింగ్, స్టాటిస్టికల్ అధికారి, రూరల్ డెవలప్‌మెంట్‌లో ఐసిటి అధికారి వంటి శాఖలు కేటాయిస్తే తమ ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుందని మీరు అంటున్నారు. అంతేకాకుండా 85 శాతంకి పైగా ఇంజినీరింగ్ పట్టబద్రులైన డిజిటల్ అసిస్టెంట్లలో చాలా మంది బోధన, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌లుగా అనుభవం కలిగి ఉన్నారని వీరికి ఎఐ, డేటా అనలిటిక్స్‌పై శిక్షణ ఇస్తే రాష్ట్ర జిడిపికి దోహదపడతామని మీరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను పరిగణనలోకి తీసుకొని డిజిటల్ అసిస్టెంట్ల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు. తమ సాంకేతిక నైపుణ్యాలను సద్వినియోగం చేసేలా ఉద్యోగోన్నతుల ఛానల్, వేతన స్కేల్, శిక్షణల్లో సంస్కరణలు తీసుకురావాలని ప్రస్తుతం వీరు వినతులు అందిస్తున్నారు.



ప్రభుత్వ విప్ అశోక్‌కు వినతిపత్రం అందజేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు (ఫైల్)

ఎఎస్‌ఒలుగా అవకాశం కల్పించాలి



277 డిజిటల్ అసిస్టెంట్లని ప్రణాళిక శాఖలో ఎఎస్‌ఒలుగా అవకాశం కల్పిస్తూ కల్పించేందుకు కమిటీ నియమిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జిఒ 20 తక్షణమే పునరుద్ధరించి అర్హత కలిగిన డిజిటల్ అసిస్టెంట్లను ఎఎస్‌ఒలుగా ప్లానింగ్ డిపార్ట్‌మెంట్లోకి తీసుకోవాలి. అదే విధంగా ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యేక సాంకేతిక పరీక్ష (కాట్ -3)లో ఉత్తీర్ణత సాధించిన తమను రేషనలైజేషన్‌లో భాగంగా టెక్నికల్ ఫంక్షనరీగా పరిగణించి అర్హతను అనుసరించి పూర్తిస్థాయి సాంకేతిక విభాగాల్లో అవకాశాలు కల్పించాలి.

- పి.జగదీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి

పునరాలోచించాలి



డిజిటల్ అసిస్టెంట్లలో 80 శాతం మంది బిటెక్, ఎంటెక్, పిహెచ్‌డి పూర్తిచేసి అపారమైన సాంకేతిక పరిజ్ఞానం కలిగినవారు ఉన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మాకు టెక్నికల్ స్థాయిలో ఉద్యోగోన్నతి కల్పించాలని కోరుతున్నాం. సచివాలయ వ్యవస్థ ప్రారంభమైన దగ్గర నుంచి డిజిటల్ అసిస్టెంట్లు నిరంతరం తమ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సేవలందిస్తున్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరడంలో విశేష కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర 2047 కళల సహకారానికి డిజిటల్ అసిస్టెంట్లు చిత్తశుద్ధితో పనిచేసి ముఖ్యంగా స్వర్ణాంధ్ర 2047 సాధనలో కీలక పాత్ర పోషిస్తారు.

- కె.అప్పన్న, జిల్లా ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి

బోధనా పద్ధతుల్లో నాణ్యతే లక్ష్యం

ప్రజాశక్తి- కవిటి

బోధన పద్ధతుల్లో నాణ్యత పెంచడమే టీచ్ టూల్ లక్ష్యమని సిఆర్‌పి బి.తులసీదాస్ అన్నారు. మండలంలోని తుంగానపుట్టుగ, బొగిడియపుట్టుగ, మున్నిపుట్టుగ తదితర పాఠశాలల్లో టీచ్ టూల్ అబ్జర్వేషన్, సోషల్ ఆడిట్ నిర్వహించారు. తులసీదాస్ ఆయా పాఠశాలల్లో ఫర్నిచర్, టాయిలెట్ మెయింటెనెన్స్, ఎస్‌ఎంసి మీటింగ్ తదితర వివరాలు యాప్‌లో నిక్షిప్తం చేశారు.



అభ్యాసన పద్ధతులు గమనిస్తున్న తులసీదాస్

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



మాట్లాడుతున్న సురేష్ బాబు

'తల్లీబిడ్డ' డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

గర్భిణులు, బాలింతలకు అత్యవసరంగా ఆస్పత్రులకు చేర్చడంలో కీలకంగా ఉన్న తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల డ్రైవర్ల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్. సురేష్ బాబు డిమాండ్ చేశారు. శనివారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో 104 పథకంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ అరబిందో యాజమాన్యం నిర్వహణలో ఉన్న తల్లిబిడ్డ వాహనాల్లో పనిచేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. కేవలం రూ.8,800 వేతనాన్ని చెల్లించి సెలవు దినాల్లో సైతం వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. కనీస వేతనాలు, ఇంక్రిమెంట్, ఇతర అలవెన్సులు చెల్లించక పోవడం వల్ల అరకొర వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 102 పథకంలో ఉన్న డ్రైవర్లందరికి ఆప్కాస్‌లో చేర్చి రూ.18,500 వేతనాలను చెల్లించాలన్నారు. ఖాళీలను భర్తీ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా 104 విధులను సైతం అప్పగించడం సరి కాదన్నారు. సర్వీసును అనుసరించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెలతో ఏజెన్సీ గడువు ముగుస్తుండడంతో డ్రైవర్లందరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం. దామోదరరావు, కోశాధికారి ఎం.మణి, సభ్యులు ఎల్.రాంబాబు, కె.రాజేశ్వరరావు, పి అనంతరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్త్రీనిధి ఎమ్‌డి వరప్రసాద్

ఎన్యుమరేటర్లకు శిక్షణ

లావేరు: స్వయం శక్తి సంఘాల సభ్యులకు, ఎన్యుమరేటర్లకు వార్షిక జీవనోపాధుల ప్రణాళికలు తయారీపై అవగాహన ఉండాలని జిల్లా స్పెషల్ ఆఫీసర్, స్త్రీనిధి ఎండి వరప్రసాద్ అన్నారు. మండలంలోని బుడుమూరు పంచాయతీలో స్వయంశక్తి సంఘాల 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రణాళికల తయారీపై ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సభ్యులు జీవనోపాధుల ప్రాణాళికలు వారే తయారు చేసుకునేలా ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం వివిధ సంస్థల నుంచి అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి కిరణ్ కుమార్, డిపిఎం మోహనరావు, స్త్రీనిధి ఎజిఎం సత్యనారాయణ, డిపిఎంఎస్ఎస్ శ్రీగౌరీ, ఎసి పి.రవి కుమార్, ఎల్‌సి నాగరాజు, ఎపిఎం సుబ్బయ్య నాయుడు తదితరులున్నారు.

ముగ్గురికి ఉగాది పురస్కారాలు

శ్రీకాకుళం అర్బన్: తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కళారత్న అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారికి ఈఅవార్డులను ప్రకటించారు. జాతీయ స్థాయిలో 116 మందికి ఈ అవార్డుల్లో చోటు దక్కింది. వారిలో జిల్లా నుంచి ముగ్గురికి చోటు దక్కింది. జిల్లాలోని పొందూరు జూనియర్ కళాశాల అధ్యాపకులు వావిలపల్లి రాజారావు, సోషల్ సర్వీసుకుగాను కొరికాన భవానీ, భరతనాట్యంలో రామ కొండిన్యకు చోటు దక్కింది. ఉగాది వేడుకల సందర్భంగా ఈ అవార్డులను అందుకోనున్నారు.



శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు



ఆమదాలవలస : జెండాను ఆవిష్కరిస్తున్న శ్రీదేవి



లావేరు : ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రజల ఆకాంక్షలను నేరవేర్చడానికి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఉన్నత ఆశయంతో టిడిపి ఆవిర్భవించిందని నాలుగు దశాబ్దాలు ప్రజల అభ్యున్నతి, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంతో పని చేస్తుందని రాష్ట్ర మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఏడురోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ఎన్‌టిఆర్‌తో పాటు ఎర్రన్నాయుడి విగ్రహాలకు ఎమ్మెల్యే గొండు శంకర్, పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణతో కలిసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాలను ఉన్నత స్థానానికి చేర్చిన ఘనత టిడిపిదేనన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పైడి శెట్టి జయంతి, నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు చౌదరి నారాయణమూర్తి, అందవరపు సంతోష్, చిట్టి నాగభూషణం, రెడ్డి శంకర్, మెండ దాసునాయుడు, కొర్ను ప్రతాప్, జామి భీమశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

మండల వీధిలో జరిగిన టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాలిశెట్టి మల్లిబాబు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పి.మాధవి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: తెలుగు ప్రజలు ఉన్నంత కాలం టిడిపి పార్టీ సజీవంగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షులు పూజారి శైలజ, మాజీ ఎంపిపిలు పాల్గొన్నారు.

అరసవల్లి: తెలుగు వారి గొప్పతనం, తెలుగుజాతి మహోన్నత స్థానం ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన టిడిపి అని, వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గొప్పతనమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం కిష్టప్పపేటలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జెండాని ఆవిష్కరించి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అన్ని వర్గాల వారికి మహోన్నత స్థాయికి తీసుకువెళ్లే పార్టీ టిడిపి అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లావేరు: లావేరు కూడలిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. తాళ్లవలసలో రాష్ట్ర మహిళా కార్యదర్శి ముప్పిడి సుజాత జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, టిడిపి ప్రధాన కార్యదర్శి పి.మధుబాబు, చేనేత కార్మికుడు బాసిన ప్రకాశం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆమదాలవలస: టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆమదాలవలస, సరుబుజ్జిలి మండలాలతో పాటు మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించి జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో టిడిపి ఇన్‌ఛార్జి ఎన్ని శ్రీదేవి, టిడిపి నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, నూక రాజు పాల్గొన్నారు. తొగరంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, సరుబుజ్జిలిలో రాష్ట్ర కార్యదర్శి శివ్వాల సూర్యనారాయణ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ఎండ రామారావు, దవల సింహాచలం, కందుల వెంకట్రావు, ఇల్లాకుల ప్రభాకర్, బసవ ఉమ పాల్గొన్నారు.

బూర్జ: మండలంలో పలు గ్రామాల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణనాయుడు అనెపు రామకష్ణ నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు సీతారాం బాబు నాయుడు జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తపేటలో అపశృతి

వజ్రపుకొత్తూరు : టిడిపి జెండా ఆవిష్కరణలో అపశృతి చోటు చేసుకుంది. మండలంలోని కొత్తపేటలో టిడిపి నాయకులు బడే ధనరాజు జెండాను ఆవిష్కరిస్తున్న సమయంలో ఇనుప పోలు విద్యుత్ తీగలపై పడటంతో షాక్ గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వెంటనే స్థానికులు స్పందించి పూండిలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. నాయకులు పరామర్శించారు

ఇచ్ఛాపురం : పట్టణంలోని స్టాండ్ బస్టాండ్ వద్ద టిడిపి జెండాను ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఎగురవేశారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

పాతపట్నం : స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జెండాను ఆవిష్కరించారు.



కోటబొమ్మాళి : జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు



కవిటి : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న విప్ అశోక్

కొత్తూరు : కొత్తూరు, గూనభద్ర, నివగాం, కర్లెమ్మ ఆర్అండ్ఆర్, కుంటిభద్ర గ్రామాల్లో టిడిపి జెండాలను ఆవిష్కరించారు.

సోంపేట : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఆరోగ్యవరం నేత్రాస్పత్రి కూడలి వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

కవిటి: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముకని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా కవిటి బస్టాండ్ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి, తెలుగు ప్రజలకు ఎన్‌టిఆర్ చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. అనంతరం కవిటి బస్టాండ్ నుంచి ప్రగడపుట్టుగ, జల్లుపుట్టుగ, తిప్పనపుట్టుగ, ఈదుపురం మీదుగా ఇచ్ఛాపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

నరసన్నపేట : టిడిపి ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన నాయకులు పాల్గొన్నారు.

పలాస : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు జెండాను ఆవిష్కరించారు.

మెళియాపుట్టి : టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టిడిపి మండల అధ్యక్షులు భాస్కర్ గౌడ, ఎంపిటిసి మాజీ సభ్యులు ఎస్.మోహనరావు, బి.లోకేశ్వరాయణ, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి మండల తెలుగు యువత అధ్యక్షులు బసవ పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు బూర్ల లలితకుమారి పాల్గొన్నారు.

నౌపడ : సంతబొమ్మాళి మండలం నౌపడ, మర్రిపాడు, భావనపాడు, సంతబొమ్మాళి పంచాయతీల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. నౌపడ పార్టీ కార్యాలయంలో మహంతి రాజు, వాడరేవు కృష్ణారావు పతకావిష్కరణ చేశారు. మర్రిపాడులో టిడిపి నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రామ్ ప్రసాద్ ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు.

విద్యార్థుల ప్రతిభ గుర్తింపు

ప్రజాశక్తి- పోలాకి

తెలుగు రాష్ట్రాల్లో ప్రతిభను ప్రోత్సహించే సంస్థ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మండలంలోని రాళ్లపాడు ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. ఈ పాఠశాల విద్యార్థులు 118 రసాయన శాస్త్ర మూలకాల పేర్లు చెప్పడం, 20 అంకెల సంఖ్యల వర్గమూలాలు కట్టడం, జూ (పై) విలువను 100 స్థానాల వరకు చెప్పడం, 360 డిగ్రీల వరకు త్రికోణమితి విలువలు చెప్పడం, ఎలక్ట్రానిక్ విన్యాసాలు రాయడంపై తరగతులకు చెందిన అనేక గణిత సమస్యలు సాధించడం తదితర అంశాల్లోప్రతిభ కనబరిచారు. ఇందుకు గాను సంస్థ ప్రతినిధి కె.రామకృష్ణరాజు విద్యార్థులను అభినందించి పాఠశాల హెచ్.ఎం బంటుపల్లి ధనుంజయ దేవ్‌కు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు రాడ సురేష్, పావన్ మూర్తి లను అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు శ్రీనివాస్‌రెడ్డి, సదాశివుని శ్రీనివాసరావు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు జి.లక్ష్మీనారాయణ, పాగోటి వాసు, సర్పంచ్ బోర సోమేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ చక్క సింహాచలం, ఉపాధ్యాయులు రాడ సురేష్, పావన మూర్తి, తండ్యాల జనార్దన్, సిఆర్‌పి సీతారాం పాల్గొన్నారు.



ప్రశంసాపత్రం అందజేస్తున్న సభ్యులు

'చింతాడ' పరామర్శ

బూర్జ: వైసిపి ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ బూర్జ మండలంలోని పలువురిని శనివారం పరామర్శించారు. మండలంలోని పాలవలస పంచాయతీలో ఇటీవల అనారోగ్యంతో మృతి ముడిలి అప్పలస్వామి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సమన్వయకర్త, వైసిపి మండల అధ్యక్షుడు కండాపు గోవిందరావు, వియ్యపు కృష్ణమూర్తి, జల్లు బలరాం, సర్పంచ్ రాజారావు, సురేష్ కుమార్, సాకెట్టు శ్రీనివాసరావు, పాపారావు, కార్యకర్తలు, సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న రవికుమార్

వైస్ చైర్‌పర్సన్ అనర్హత ఆమోదం

● సొంత పార్టీలో లభించని మద్దతు ● మాట్లాడడానికీ ఇవ్వని అవకాశం


అవకాశం ఇవ్వాలని కోరుతున్న స్వర్ణమణి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, ఏడో వార్డు వైసిపి కౌన్సిలర్ లాభాల స్వర్ణమణిపై టౌన్ ప్లానింగ్ అధికారి పెట్టిన అనర్హత అంశంపై కౌన్సెల్‌లో మెజారిటీ సభ్యులు టిడిపితో కలిసి ఆమోదించడం వివాదాస్పదంగా మారింది. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సెల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. అనంతరం టేబుల్ ఎజెండాగా మూడు అంశాలతో మరో సమావేశం కొనసాగిస్తూ వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి విధి నిర్వహణలో విఫలం చెందారని ఆర్‌టిఐ ఫిర్యాదుల వ్యవస్థను ప్రజా ప్రయోజనాలకు కాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించినట్లు గురించారు. పురపాలక చట్టంలో 1965లో సెక్షన్ 17 అనుసరించి అనర్హతపై కౌన్సెల్‌లో చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి కౌన్సెల్ ఆమోదం కోరుతూ అజెండాలో పొందుపరిచారు. ఈ అంశంపై కౌన్సెల్‌లో మెజారిటీ సభ్యులు టిడిపితో కలిసి ఆమోదించారు. ఈ అంశంపై వైసిపి కౌన్సిలర్ బచ్చు జగన్ మాట్లాడుతూ ప్రజలతో ప్రత్యక్షంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు వార్డులో బాగోగులు గురించి తెలిసినంత ఎవ్వరికీ తెలియదని అన్నారు. వార్డులో సమస్యలు సమావేశంలో అధికారులను నిలదీసినా పనులు జరగని పక్షంలో నిర్లక్ష్యం అధికారులదా? ప్రజాప్రతినిధులదా? అని ప్రశ్నించారు. మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా సమావేశంలో ఈ వివాదాస్పద అంశంపై ఎన్నిక నిర్వహించకుండా ఏకపక్షంగా చైర్‌పర్సన్ నిర్ణయం తీసుకోవడం దారుణమని స్వర్ణమని ఆరోపించారు.

టిడిపి నాయకులతో చేతులు కలిపి సొంత పార్టీలో కౌన్సిలర్‌కు సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంపై వాగ్వివాదానికి దిగారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం పనిచేయాలని, డబ్బులు అందితే ఒకలాగా, అందకపోతే మరోలాగ ఉండకూడదని అన్నారు. టిడిపి ఆరుగురు కౌన్సెలర్లపైనా అనర్హత అంశంపై మద్దతు పలికి వైసిపి మెజారిటీ కౌన్సిలర్లతో అంశం ఆమోదించారు. ఇటీవల నిర్వహించిన ఆశీలు వేలం పాటలు కౌన్సెల్ ఆమోదించింది. సమావేశంలో కమిషనర్ ఎన్.రమేష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్‌ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ భారతీ దివ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


ఎంపికైన ఇంజినీరింగ్ విద్యార్థులు

ఉద్యోగాలకు 21 మంది ఎంపిక

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో పూర్తిచేసిన సిఎస్ఇ, ఐటి, సిఎస్ఎం. ఇసిఇ విభాగాలకు చెందిన 21 మంది విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనపరచి ప్రముఖ డిలైట్ సాఫ్ట్‌వేర్ కంపెనీకి ఉద్యోగాలకు ఎంపికయ్యారని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఎంపికైన ఉద్యోగులకు శనివారం అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరికి వార్షిక వేతనంగా రూ.4.5 లక్షల లభిస్తుందన్నారు.. క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహించి తల్లితండ్రులకు, విద్యాసంస్థకు మంచిపేరు తీసుకురావాలని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌ఐడిలు, టిపిఒ డాక్టర్ ఎం.ఎన్.వి.ఎస్.ఎస్.కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

ఉగాది శుభాకాంక్షలు

ప్రజాశక్తి- పోలాకి

ఎంతగానో ఆదరిస్తున్న కస్టమర్లకు శ్రేయోభిలాషులకు సాయిబాబా, సాయిస్వర్ణ ప్యాలెస్ యాజమాన్యం విశ్వావసు నామ సంవత్సరం ఉగాది, మొదటి వార్షికోత్సవం శుభాకాంక్షలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నానాజీ బ్రదర్స్ మాట్లాడుతూ ఉగాది సందర్భంగా కొన్ని ఆఫర్లు ఇవ్వనున్నామని తెలిపారు. ప్రతి 22 క్యారెట్ బంగారు ఆభరణాల కొనుగోలుపై ఎటువంటి తరుగు మజూరీ లేదన్నారు. అలాగే జిఎస్‌టి కొనుగోలుదారుల తరుపున తామే చెల్లిస్తామన్నారు. కేవలం 24 క్యారెట్ రేట్ మాత్రమే చెల్లించాలి. ఈ ఆఫర్ కేవలం ఆదివారం తొమ్మిది గ్రాములపై కొనబడిన బంగారు ఆభరణాలకు మాత్రమే వర్తిస్తుందన్నారు.

22 క్యారెట్ బంగారు ఆభరణాలపై మాత్రమే ఇవ్వనున్నామన్నారు. స్కీమ్‌లో జాయిన్ అయిన మొదటి నెల వాయిదాల్లో 50 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నామన్నారు. ప్రతి గ్రాము బంగారు ఆభరణాలు 22 క్యారెట్ గోల్డ్ ఆర్నమెంట్స్ కొనుగోలుపై 100 గిఫ్ట్ వాచర్ ఇవ్వన్నామని తెలిపారు. ఈ ఆఫర్ 25 మార్చి నుంచి 5 ఏప్రిల్ వరకు మాత్రమేని అన్నారు. వాచర్ కాలపరిమితి ఏప్రిల్ 30 వరకు మాత్రమేనని అన్నారు. సాయిబాబా పెరెల్స్ ఆర్‌టిసి కాంప్లెక్స్ పక్కన, సాయిస్వర్ణ ప్యాలెస్ శ్రీదేవి కాంప్లెక్స్. మరిన్ని వివరాలకు 8305369369, 8712877369 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

సిబ్బంది కొరతతో అవస్థలు

వజ్రపుకొత్తూరు: మండలంలోని నగరంపల్లి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, సర్వేయర్ కొరత వేధిస్తుందని కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బి.ఆనందరావు అన్నారు. ఈ మేరకు శనివారం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం బదిలీలు ప్రక్రియ చేపట్టి నాలుగు నెలలు అయ్యిందన్నారు. ఇప్పటికీ ఖాళీ స్థానాలు భర్తీ చేయకపోవడంతో ఆయా పనులు స్తంభించిపోయి, దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సచివాలయం పరిధిలో భూమి తాలూకా మ్యుటేషన్, అడంగల్, 1బిలు రైతులకు అందక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరణ, పుట్టిన రోజు ధ్రువపత్రాలు అందడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్.మోహనరావు, బి.రామకృష్ణ పాల్గొన్నారు.

రామారావుకు పురస్కారం

టెక్కలి: సమతా సైనిక్‌దళ్ జిల్లా కార్యదర్శి, దళిత సంఘ నాయకుడు చల్లా రామారావుకు అంబేద్కర్ సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న రామారావు అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేశారు. ప్రస్తుతం నందిగాం మండలం నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఒంగోలులో ఆదివారం అవార్డు అందుకోనున్నారు. రామారావుకు దళిత సంఘ నాయకులు బోకర నారాయణరావు, యడ్ల గోపీ, సుంకు గోపీనాథ్, బెలమర ప్రభాకరరావు, కూరాకుల యాదవ్ అబినందించారు.

ప్రశాంత్‌కు ప్రశంసలు

కొత్తూరు : గుంటూరులో ఈ నెల 28 29 తేదీల్లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు మండలంలోని గూనభద్రకు చెందిన మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు. గ్లోబల్ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన యువతకు మనోవైజ్ఞానిక సామర్థ్యాలు అనే అంశంపైన నిర్వహించిన సదస్సు నిర్వహించారు. కెరియర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పాల్గొని సెకండరీ పాఠశాల స్థాయి విద్యార్థుల మానసిక ఆరోగ్యం ప్రాధాన్యత అనే అంశంపైన మాట్లాడారు. అనంతరం మేయర్ షేక్ సజీలా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ సరోజ సైకాలజిస్టులు అభినందిస్తూ... ప్రశంసపత్రాన్ని అందజేశారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న ప్రశాంత్‌కుమార్

నాటుసారా నిర్మూలన అందరి బాధ్యత

మున్సిపల్ చైర్మన్ గిరిబాబు


మాట్లాడుతున్న మల్లిఖార్జునరావు

పలాస : నాటుసారా నిర్మూలన అందరి బాధ్యత అని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషియన్ స్టేషన్ పరిధిలోని పెంటిభద్రలో శనివారం నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటుసారా తయారీ, విక్రయాలు చేయడం వల్ల వీటికి బానిసైన వారి కుటుంభాలు చిన్నాభిన్నంగా మారుతున్నాయని అన్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.మల్లిఖార్జునరావు మాట్లాడుతూ నాటుసారా తయారీ, విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ సవర రాంబాబు, పైక్రైదాజీ, కె.ధర్మారావు, యూత్ లీడర్ దిలీవ్, ఎ.ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థిని అభినందిస్తున్న ఎంఇఒ ధనుంజయ

విద్యార్థినికి అభినందనలు

కవిటి: ఇటీవల విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో జాడపూడి ఆర్‌ఎస్‌లోని విజేత పాఠశాల విద్యార్థిని విద్యా శ్రీసాహు మంచి ప్రతిభ కనబరిచి ఎంపికైంది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి విద్యార్థిని శనివారం అభినందించారు. భవిష్యత్‌లో మరించి మరింత శ్రద్ధతో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పిరియా వేణుగోపాల్, రామ్‌కుమార్, విద్యార్థి తల్లిదండ్రులు రమేష్ సాహూ, సుస్మిత సాహూలాల్ తదితరులు పాల్గొన్నారు.

డిఎల్‌పిఒ తనిఖీ

పాతపట్నం : పాతపట్నం పంచాయతీ కార్యాలయాన్ని టెక్కలి డిఎల్‌పిఒ గోపిబాల శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్నుల వసూళ్ల వేగంతం చేయాలని పంచాయతీ అధికారులను సూచించారు. చలానాలు స్వర్ణ పంచాయతీ వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఆర్థికసాయం

పాతపట్నం : మండలంలోని తీమరకు చెందిన భైరి లక్ష్మణరావుకు చెందిన ఆవు దూడ గతేడాది డిసెంబరు పులి దాడిలో మృతి చెందింది. ఈ మేరకు లక్ష్మణరావుకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.15 వేలు శనివారం ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్రకుమారి, అటవి శాఖ అధికారులు పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం : ఉగాది వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు


శ్రీకాకుళం : ఉగాది వేడుకల్లో చిన్నారులు

ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజాశక్తి- కవిటి

స్థానిక కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పచ్చడితోపాటు మిఠాయిలు అందించారు. అనంతరం స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు బెందాళం రమేష్‌ను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జనవరి 1 వద్దు - ఉగాది ముద్దు అంటూ నినదిస్తూ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఒ రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పట్టణంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలు వైభవంగా జరిగింది. స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి అధ్యక్షతన విద్యార్థుల వస్త్రధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. విజేతలకు స్కూల్ సెక్రటరీ డి.ఇందిరారెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సి.పూరి ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, శంకర్, శ్రీధర్, పద్మజ, జయలక్ష్మి, మీనా, రవి, యశోద, శాంతి, సరోజ, ప్రమీల పాల్గొన్నారు.

టెక్కలి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ముందస్తు ఉగాది వేడుకల్లో ప్రిన్సిపాల్ తెంబూరు గోవిందమ్మ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ వె.వి.సి.హెచ్.లీలాపద్మజ ఎస్.ధర్మారావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి. మెళియాపుట్టిలోని నలందా పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఉగాది సంబవరాలు నిర్వహించారు. ల్లో శనివారం ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు లింగాల సంజీవరావు, ఎన్ని నూకయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎస్.దేవేంద్రరావు, ప్రిన్సిపాల్ జె.జె.ప్రతాప్, ఎఎస్‌ఐ బి.అప్పన్న ఎంఆర్‌సి సిబ్బంది శారద, మురళి, ధర్మారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని పిఎన్ కాలనీలో గల జోయ్ కిడ్స్ స్కూల్‌లో శనివారం చిన్నారుల ఉగాది సంబరాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

వైస్ ఎంపిపి జన్మదినం

కోటబొమ్మాళి: మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుక్క రోజారామకృష్ణ జన్మదిన వేడుకలు ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు ఛాంబర్‌లో శనివారం నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, వైసిపి మండల అధ్యక్షులు సంపతిరావు హేమసుందర్‌రాజు, మెట్ట సింహాచలం, కవిటి రామరాజు, గోవిందరావు, నూక సత్యరాజు, బొడ్డు అప్పన్న, సోమేశ్వరరావు పాల్గొన్నారు.


తిలక్‌కు కేక్ తినిపిస్తున్న రామకృష్ణ

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించాలని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి సూచించారు. ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులకు 14 రోజుల పాటు నిర్వహించిన పునశ్చరణ తరగతుల ముగింపులో భాగంగా స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం నిర్వహించిన పరేడ్‌లో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వు జిల్లా పోలీసు శాఖకు వెన్నెముకగా నిలుస్తుందన్నారు. పోలీసులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, శారీరక దారుఢ్యాన్ని మెరుగుపర్చుకునే విధంగా చూసుకోవాలన్నారు. పోలీసులు అందరికీ మార్గదర్శకంగా నిలిచే విధంగా ప్రవర్తించాలన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి కె.వి రమణ, డిఎస్‌పి శేషాద్రి, ఆర్‌ఎస్‌ఐలు, ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న మహేశ్వర రెడ్డి

ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు

కోటబొమ్మాళి, గుజరాతీపేట: జిల్లా ప్రజలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కొత్త వసంతం అందరికీ సంతోషాలు తీసుకురావాలని, సుఖ శాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అందరి ఆకాంక్షలకు దర్పణం పట్టేలా ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోందని తెలిపారు.

తెలుగు కొత్త సంవత్సరం ఉగాది అన్ని కుటుంబాల్లో ఆనందాన్ని నింపాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఎస్‌పి కె.వి. మహేశ్వర రెడ్డి ఆకాంక్షించారు. ఈనెల 31న రంజాన్ పండగను పురస్కరించుకుని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా ఈ పర్వదినం నిలవాలని ఆకాంక్షించారు.

పట్టుబడిన

గంజాయి ముఠా

- 21 కేజీల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం
- ఐదుగురు అరెస్టు
- డిఎస్‌పి సిహెచ్.వివేకానంద

ప్రజాశక్తి - గుజరాతీపేట

గంజాయి అక్రమంగా నిల్వ ఉంచడంతో పాటు రవాణా చేసేందుకు సిద్ధమవుతున్న ఒక ముఠా శనివారం పోలీసులకు పట్టుబడింది. ఈ కేసులో మొత్తం తొమ్మిది మంది పట్టుబడగా, ఐదుగురిని అరెస్టు చేశారు. గంజాయి సేవిస్తున్న మరో నలుగురికి 41ఎ నోటీసులు అందజేసి పంపించారు. అరెస్టు చేసి, వారి నుంచి 21 కేజీల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, రూ.400 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాకుళం నగరంలోని డిఎస్‌పి సిహెచ్.వివేకానంద శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులకు శనివారం ఉదయం 10.30 గంటల సమయంలో స్థానిక రెల్లివీధిలోని రోటరీ క్లబ్ శ్మశానం సమీపంలోని తుప్పల వద్ద గంజాయి ముఠా కదలికలపై వచ్చిన సమాచారంతో ఎస్ఐ సంతోష్ తన సిబ్బందిని వెంటబెట్టుకుని అక్కడి చేరుకున్నారు. అక్కడ తొమ్మిది మంది కూర్చొని వారి మధ్య రెండు గోనె సంచులు ఉండడాన్ని పోలీసులు గమనించారు. పోలీసులను చూసి వారు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించారు. కేసులో మొదటి ఇద్దరు ఒడిశాకు చెందిన కైలాష్ చంద్ర బెహరా, సంతోష్ కుమార్ ఒడిశాకు చెందిన వారిగా గుర్తించారు. ఒడిశాలో గంజాయి కొని ఆంధ్రలో ఎక్కువ ధరకి అమ్ముతున్నారు. గతంలో వీరిపై ఇచ్ఛాపురంలో ఒక గంజాయి కేసు కూడా ఉన్నట్లు చెప్పారు. వీరు శ్రీకాకుళంలోని బూడియా కాళీ అను వ్యక్తికి గంజాయిని విక్రయిస్తున్నారు. శ్రీకాకుళంలో గంజాయి తాగే వారికి ప్యాకెట్లలో అమ్ముతూ కాళీ డబ్బులు సంపాదిస్తున్నాడు. ఇతనిపై ఆరు కేసులతో పాటు రెండో పట్టణ స్టేషన్‌లో రౌడీషీట్ కేసూ ఉన్నట్లు తెలిపారు. ఇతనితో పాటు చిన్నారావు, దిలీప్ కూడా గంజాయి అమ్మేవారు. వీరంతా తరచూ రోటరీ క్లబ్ శ్మశానంలో కలిసి గంజాయి అమ్ముతూ తాగడం అలవాటుగా మార్చుకున్నారని వివరించారు. వారిపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సిఐ పి.ఈశ్వరరావు, ఎస్ఐ ఆర్.సంతోష్ పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి వివేకానంద